తాగునీటికి కటకట

- పదిరోజులు అవుతున్నా సరఫరా కాని నీరు
- ఇబ్బందుల్లో ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు


బొల్లారం వ్యూ

జిన్నారం(పటాన్‌చెరు): రోజు రోజుకి తాగునీటి కోసం ఏదో ఒక చోట ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పటాన్‌చెరు పరిధిలో మాత్రం తాగు నీటికి జనం ఇబ్బంది పడుతున్నారు. దీంతో రోజువారి కార్యకలాపాలకు ఇబ్బంది కలుగుతుందని స్థానికులు చెబుతున్నారు. నీరు రాక పది రోజులు గడిచినా మంచినీటి సరఫరా కోసం జనం ఇబ్బందులు పడుతున్నారు. నీటికోసం ఎదురు చూడటమే కాకుండా ఎప్పుడు సరఫరా చేస్తారా..అని తహతహలాడుతున్నారు. నీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. దీంతో అక్కడి జనం నీటి సరఫరా సక్రమంగా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో సుమారు 50వేలకు పైగా జనాభా ఉంటుంది. ఇక్కడ పరిశ్రమలు ఎక్కువగా ఉండడంతో ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలు పనుల కోసం స్థిరపడ్డారు. ఇక్కడి పరిశ్రమల్లో పనులు చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తుంటారు. అంతేకాకుండా జనాభాకు సరిపడా మౌలిక వసుతులు కల్పించడంలో ఇక్కడి పాలకులు, అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలున్నాయి. మంజీరాతో పాటు కాళేశ్వరం నీటిని తాగునీటి కోసం వినియోగిస్తున్నా, సరఫరా మాత్రం నామమాత్రంగానే ఉంది. ప్రతి నిత్యం లక్షల లీటర్ల నీరు అవసరం ఉండగా, పదిరోజులకోసారి నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని జనం చెబుతున్నారు. ప్రైవేట్ ఆర్వో ప్లాంట్‌ల నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. దీంతో వారికి అదనంగా ఖర్చవుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సకాలంలో నీటిని సరఫరా చేయించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు

ఎమ్మెల్యే సహకారంతో సమస్య పరిష్కారానికి చర్యలు



ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సహకారంతో బొల్లారంలో తాగునీటి సమస్యను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నాం. మున్సిపల్ అధికారులు ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలి.

– చంద్రారెడ్డి, కౌన్సిలర్, బొల్లారం

ఇండ్ల మధ్యలో మురుగు


ఇళ్ల మధ్యలో చేరిన మురుగు నీరు

సంగారెడ్డి టౌన్: ఇరిగి పల్లి గ్రామంలో ఇళ్ల మధ్యలో మురుగు నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో దురవాసన వెదజల్లడమే కాకుండా భరించలేని కంపు వస్తుందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. సాయంత్రం కాగానే దోమలు బెడద తట్టుకోలేకపోతున్నామన్నారు. దోమలు కుట్టడంతో వ్యాధుల బారిన పడుతున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని అధికారులు ఆదేశాలు ఉన్నప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. మురుగునీటి సమస్య పరిష్కరించాలని పలుమార్లు సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం శూన్యం. దీంతో ఇక్కడ అధికారుల పని తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రజక సంఘం కేలండర్ ఆవిష్కరణ


కేలండరను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్, సంఘం నాయకులు

ఝరాసంగం(జహీరాబాద్): జహీరాబాద్ డివిజన్ కేలండర్‌ను రజక సంఘం నాయకులు ఆవిష్కరించారు. శుక్రవారం ఝరాసంగం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో డిప్యూటీ తహసీల్దార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు శ్రీశైలం, డివిజన్ ఉప ప్రధాన కార్యదర్శి రాజకుమార్, శ్రీనివాస్, శివన్న, లక్ష్మణ్, కృష్ణ, సంగమేశ్వర్, నర్సింలు, పండు, రాములు, రాజు, బస్వరాజ్, రవి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్: మడివాల రజక సంఘం ఆధ్వర్యంలో కేలండర్ ఆవిష్కరించారు. సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు అల్గోల్ బక్కన్న, సంఘం నాయకులు చంద్రశేఖర్, కిష్టన్న, వెంకటేశం, రాజ్‌కుమార్, నర్సింహులు, రవీందర్, పండరి, రాజు, సందీప్, ఎన్.శ్రీనివాస్, మల్లేశం, చంద్రశేఖర్, శ్రీశైలం, శివశంకర్, నగేష్, శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు


ఎంఐజి కాలనీలో విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ఎంఐజీకాలనీలో సింధు ఆదర్శం మహిళా మండలి అధ్యక్షురాలు రాణి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను శుక్రవారం కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి రోజున ప్రతి ఇంటి ముందు రంగు, రంగుల ముగ్గులు వేయడం సాంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి ప్రతినిధులు శ్రీదేవి, మణిమాల, జ్యోతి, ఫాతిమా, రాధ, సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో: గీత భూపాల్ రెడ్డి జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. విజేతలకు కార్పొరేటర్లు పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డిలు బహుమతులను ప్రదానం చేశారు.


సదాశివపేట ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు

సదాశివపేట(సంగారెడ్డి): శుక్రవారం భోగి పండుగ ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాంస్కృతిక కమిటీ తరపున విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. శాంతినికేతన్ విద్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎస్. శ్రీనిధి, ఎం. మౌనిక, వర్ధిని, అరిసియాబేగం, బి. స్వాతి, కే. శ్రీనిదిలకు కరస్పాండెంట్ మాలిపటేల్ ప్రభు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నారాయణఖేడ్: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి శుక్రవారం క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. కంగ్టి మండలం ఎన్కెమురికి చెందిన సంజీవ్‌కు రూ.15వేలు, కంగ్టికి చెందిన కీర్తనకు రూ.20వేలు, టింకటికి చెందిన అంకితకు రూ.36వేలు, కోలపల్లికి చెందిన విజయకు రూ.40వేలు, రుక్కమ్మకు రూ.56వేలు, సిర్గాపూర్‌కు చెందిన జావేద్‌కు రూ.26వేలు పంపిణీ చేశారు.

ముదిరాజ్‌ల అభివృద్ధి కృషి
మహాసభ ఉపాధ్యక్షుడు నారాయణ


భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

వట్‌పల్లి(అందోల్): ముదిరాజుల అభివృద్ధి, సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ అన్నారు. శుక్రవారం కేరూర్ గ్రామంలో ముదిరాజ్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ అందోల్ నియోజక కన్వీనర్ డీబి నాగభూషణం, నాయకులు చాపల వెంకటేశం, సీఎస్‌సీఎస్ చైర్మెన్ వినోద్‌గౌడ్, నర్సింలు, శ్రీనివాస్, రాములు, పాండు, సత్యం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

హత్నూర (సంగారెడ్డి): హత్నూర మండలం చింతలచెరువులో శుక్రవారం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంబటి సుధాకర్, బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి అర్జున్ మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహభావాన్ని అలవర్చుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు.

'సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి'


చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మాణిక్ రావు

ఝరాసంగం(జహీరాబాద్): ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సూచించారు. శుక్రవారం ఝరాసంగం, మాచనూర్, జునేగావ్ లలో ఆయన ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జగదీశ్వర్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటా రెడ్డి, కేతకి ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింలు, ఇజ్రాయిల్ బాబి, సంతోష్ కుమార్ పాటిల్, ఏజాజ్ బాబా, వెంకటేశం, సంగమేశ్వర్, లక్ష్మణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగువారి పండగల్లో సంక్రాంతికి ప్రాధాన్యం


బహుమతులు అందిస్తున్న ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్

పటాన్‌చెరు టౌన్: తెలుగువారి పండగల్లో సంక్రాంతికి ఎంతో ప్రాధాన్యత ఉందని బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం ముత్తంగి మహిళ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి రంగోలి పోటీలకు ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో ప్రతి పండగకు విశిష్టత ఉందన్నారు. అనంతరం రంగోలీ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్, ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు దేవేందర్ గౌడ్, జిల్లా మహిళ మోర్చా నాయకులు సుజాత, శిరీష, ముత్తంగి వార్డు సభ్యులు దుబాయ్ అశోక్, ఎస్‌సీఆర్‌పీఎస్ నాయకులు గడ్డ యాదయ్య,గ్రామస్తులు, ఎస్ఆర్‌కె యువసేన నాయకులు రాజు గోపాల్ యాదవ్, ఆదిత్య, సంఘమేశ్, డిడి సాయి,ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి


క్రీడలను ప్రారంభిస్తున్న దృశ్యం


హద్నూర్‌లో టోర్నీని ప్రారంభిస్తున్న సీఐ

వట్‌పల్లి(అందోల్): క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్ జ్యోషి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిజిలీపూర్‌లో జిల్లాస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. పోటీల్లో మొత్తం 28 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్‌గౌడ్, నాయకులు బసంత్‌రావు, కచుర్‌రావు, రాములు, రమేశ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శుక్రవారం క్రికెట్ టోర్నీలో ప్రెస్ జట్టు విజేతగా నిలిచింది. ఉదయం హద్నూర్ పోలీస్‌ల అధ్వర్యంలో నిర్వహించిన టోర్నీలో పోలీస్ జట్టు ప్రజా ప్రతినిధులు, నాయకులు జట్టు తలపడ్డాయి. అందులో పోలీస్ జట్టు విజయం సాధించింది. అనంతరం గెలుపొందిన జట్టుతో ప్రెస్ జట్టు తలపడింది. హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో చివరకు ప్రెస్ జట్టు విజయం సాధించింది. పోలీస్ జట్టు తరపున జహీరాబాద్ రూరల్ సీఐ వెంకటేశం, హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, నాయకుల జట్టు తరపున మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవిందర్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, సర్పంచ్‌లు పీటర్‌రాజు, రవికుమార్ తదితరులు ఆడగా, ప్రెస్ జట్టు తరపున హోతి సిద్దన్న, శివకుమార్, విఠల్, వలీ తదితరులు ఆడారు. అంతకు ముందు జహీరాబాద్ రూరల్ సీఐ వెంకటేశం, హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్ బ్యాటింగ్ చేసి టోర్నీని ప్రారంభించారు.

వైభవంగా ప్రారంభమైన మకరజ్యోతి ఉత్సవాలు

- 14న స్వర్ణాభరణాల ఊరేగింపు
- అయ్యప్ప మందిరంలో దివ్యజ్యోతిదర్శనం


మకరజ్యోతికి ముస్తాబైన అయ్యప్ప దేవాలయం

సదాశివపేట(సంగారెడ్డి): హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామి మకరజ్యోతి ఉత్సవాలు అంగరంగ వైభవంగ ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పాతపేరుమాళ్ల హనుమాన్ మందిరం సమీపంలో దాతల సహకారంతో ఎకరం స్థలంలో విగ్రహాన్ని ప్రతిష్టించి మందిరాన్ని నిర్మించారు. మందిరంలో 18 మెట్లు నిర్మించి వాటికి పంచలోహ పూతతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో వినాయక, కుమారస్వామి, నాగదేవత, సంతోషిమాత మందిరాలతో పాటు నవగ్రహాలను ప్రతిష్టించారు. గాలి గోపురం నిర్మించి అలయం చుట్టూ ప్రహరిగోడను నిర్మించారు. దాతల ఆర్థిక సహకారంతో దాదాపు కోటి రూపాయలతో స్వామివారి అలంకరణ స్వర్ణాభరణాలను ప్రత్యేకంగా తయారు చేయించారు. లోక కల్యాణార్థం శబరిమలలో వెలసిన శ్రీ అయ్యప్పస్వామికి స్వర్ణాభరణాలను శ్రీ పందలరాజు గృహం నుంచి శ్రీ అయ్యప్పస్వామి వారి వంశస్థులు ఊరేగించే విధంగా సదాశివపేట పట్టణంలో 2008 నుంచి మకరజ్యోతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కేరళలో నిర్వహించే తరహాలోనే శనివారం మకరజ్యోతి ఉత్సవాలు నిర్వహిస్తారు.

నేడు అయ్యప్ప స్వామి స్వర్ణాభరణ ఊరేగింపు


సమావేశంలో మాట్లాడుతున్న అయ్యప్ప స్వాములు

సంగారెడ్డి టౌన్ : ఆయప్ప స్వామి స్వర్ణాభరణ ఊరేగింపు, ఏనుగు అంబారీ సంగారెడ్డి లో 14న నిర్వహిస్తున్నట్లు, మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సాహితీ రాము, సంగారెడ్డి పట్టణ గురుస్వామి జయప్రకాష్ తెలిపారు. శుక్రవారం శ్రీ నవరత్నాలయ దేవస్థానంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 14న ఉదయం 10 గంటలకు శ్రీ నవరత్నాల దేవస్థానంలోని అయ్యప్పకు మహా పడిపూజ నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు సంజీవనగర్ హనుమాన్ దేవాలయం నుంచి స్వర్ణభారణ ఊరేగింపు ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ ఊరేగింపు కొత్త బస్టాండ్, పాత బస్టాండ్ మీదుగా భవాని మందిర్ నుంచి శ్రీ నవరత్నాలు దేవస్థానానికి సాయంత్రం ఐదు గంటలకు చేరుకుంటుందని వివరించారు. ఈ సమావేశంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు మోహన్ రావు, శ్రీశైలం గౌడ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సభ్యులు పరమేశ్వర్ గౌడ్, గౌరి శంకర్, దుర్గా రెడ్డి, సంగన్న, బబ్లూ, మల్లేశం, పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి


క్రీడాకారులతో ఎంపీపీ మానస

హుస్నాబాద్‌రూరల్: గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. శుక్రవారం వంగరామయ్యపల్లిలో క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత పోటీలతో ప్రతిభను వెలికి తీయవచ్చని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం వ్యాయామం చేయాలన్నారు. సర్పంచ్ వంగ విజయలక్ష్మి, మార్కెట్ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి ఉన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలోని రామునిపట్లలో పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే వాలీబాల్ మండల స్థాయి క్రీడలను శుక్రవారం సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, క్రీడలతో ఆరోగ్య పరిరక్షణ, మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. ఎంపీటీసీ జ్యోతి, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

మర్కూక్(గజ్వేల్): గ్రామీణ క్రీడాకారులు ఆటల్లో రాణించి ప్రతిభ చాటాలని ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని దామరకుంట గ్రామంలో ఏకలవ్య కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందించారు. కబడ్డీ అసోసియేషన్ అనుబంధంతో దుద్దెడ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడలు నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఏకలవ్య క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రి, కార్యదర్శి నరేంద్రబాబు, రమేష్, మహేష్, భిక్షపతి పాల్గొన్నారు.

క్లుప్తంగా

పండగ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

సంగారెడ్డి టౌన్ : భోగి, సంక్రాంతి పండగ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శరత్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సూర్య భగవానుని గమనాన్ని బట్టి వచ్చే సంక్రాంతి అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నదన్నారు. కాలగమనంలో వచ్చే మంచి మార్పుకి సంకేతంగా సంక్రాంతి జరుపుకుంటారు. భోగి, సంక్రాంతి, కనుమ జరుపుకునే ప్రత్యేకత ఈ పండగదని అన్నారు. సూర్యనారాయణుడి కృపతో జిల్లా పాడిపంటలతో విలసిల్లుతూ, ప్రజలందరూ భోగ భాగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఇయన కోరారు.

ఆక్సిజన్ పార్కులో ఓపెన్ జిమ్


పార్కును పరిశీలిస్తున్న అధికారులు

నారాయణఖేడ్: ఆక్సిజన్ పార్కులో ప్రత్యేక అభివృద్ధి నిధులతో ఓపెన్‌జిమ్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు. జిమ్ పరికరాలను ఏర్పాటు చేసేందుకు సీసీ బెడ్, ఆర్టిఫిసియల్ గడ్డిని ఏర్పాటు చేశారు. పరికరాలను బిగించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ క్రాంతి, సిబ్బంది పార్కును సందర్శించి పరిశీలించారు.

'మాకు న్యాయం చేయండి'

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తమ ఇంటి స్థలాల చుట్టూ రేకులు వేసుకుంటే వాటిని కొందరు తొలగించారని వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సత్తయ్య, కార్యదర్శి బసవయ్య, ఉపాధ్యక్షుడు మూర్తి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లేశం కోరారు. శుక్రవారం విలేకరులతో వారు మాట్లాడుతూ గత 40 ఏళ్ల క్రితం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో 1500 మంది ఇంటి స్థలాలను కొనుగోలు చేశారన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

బ్రహ్మోత్సవాలకు ముస్తాబు


రామలింగేశ్వర స్వామి ఆలయం

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని రేబర్తి గ్రామంలో అతిప్రాచీనమైన శ్రీరామలింగేశ్వర ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. ఈనెల 15 నుంచి 25 వరకు కొనసాగనున్న వేడుకలకు ఆలయ బాధ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాన్ని రంగులతో సర్వాంగ సుందరగా తీర్చిదిద్దారు. ఉత్సవాల్లో భాగంగా 15న ఆలయం చుట్టూ ఎడ్ల బండ్లు తిరుగుట, ఆలయం నుంచి గ్రామం చుట్టూ ప్రభ బండ్ల ఊరేగింపు, 25న భ్రమరాంభిక సహిత రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు సర్పంచ్ నాంపల్లి సవిత తెలిపారు. కల్యాణం అనంతరం స్వామి వారి రథోత్సవం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మెల్విన్ జోన్స్ జన్మదిన వేడుకలు


రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జన్మదినం సందర్భంగా శుక్రవారం జోగిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ కార్యదర్శి డాక్టర్ అనంతరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు టి.రామకృష్ణలు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ రాంబాబు, క్లబ్ కోశాధికారి చంద్రశేఖర్, మాజీ క్లబ్ కోశాధికారి ప్రదీప్‌గౌడ్, సభ్యులు రవిశేఖర్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం


మిర్జంపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరం

జహీరాబాద్ టౌన్: మిర్జంపల్లి తండాలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ నాగార్జున నిర్వహించిన వైద్యశిబిరంలో 60 వరకు ఆవులు, గేదెలకు గర్భదారణ పరీక్షలు నిర్వహించారు. 265 మేకలకు డయేరియా మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోద్ గోపాల్, ఉపసర్పంచ్ చందర్ పవార్, వీఎల్ఓ కుమార్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఉచిత వైద్య శిబిరం**

నారాయణఖేడ్: నారాయణఖేడ్‌లో 20నుంచి 28వరకు ×మన ఊరు.. మన డాక్టర్₹ పేరిట పిల్లలకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ కుమార్తె, పిల్లల వైద్య నిపుణురాలు డా.గిరిజ షెట్కార్ తెలిపారు.

◆ **మృతికి సంతాపం**

నారాయణఖేడ్: ఖేడ్ సూపర్‌బజార్ మాజీ చైర్మన్ గొలి కిషన్‌లాల్ (82) శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ సురేష్ షెట్కార్, జెడ్పీ ప్రణాళికా సంఘం మాజీ సభ్యులు నగేష్ షెట్కార్, తాహెర్ అలీ తదితరులు ఆయన ఇంటికి వెళ్లి పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

◆ **ఘనంగా శివరావుషెట్కార్ వర్థంతి**

నారాయణఖేడ్: ఖేడ్ మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శివరావుషెట్కార్ వర్థంతిని శుక్రవారం పట్టణ శివారులోని ఆయన సమాధివద్ద ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు సురేష్ షెట్కార్, మాజీ జెడ్పీటీసీలు నగేష్ షెట్కార్, సంగీత జితేంద్రనాథ్ షెట్కార్, మాజీ సర్పంచ్ హేగమాల షెట్కార్, టీపీసీసీ సభ్యులు శ్రీనివాస్, శంకరయ్యస్వామి, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు రశీద్, తాహెర్, వైఎస్సార్ టీపీ అధికార ప్రతినిధి బొర్గి సంజీవ్‌కుమార్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆయన సమాధిపై పూలుచల్లి ఘన నివాళులు అర్పించారు.

◆ **నర్సింహస్వామి ఆలయంలో పూజలు**

న్యాల్‌కల్(జహీరాబాద్): వెంకటేశ్వర దీక్షా పరులు, భక్తులు ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ ఆధ్వర్యంలో బీదర్ సమీపంలోని శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆలయంలో యజ్ఞాలు, పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం యజ్ఞాలు నిర్వహించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

◆ **ఆర్థిక సాయం**

నారాయణఖేడ్: పట్టణంలో దూప్లానాయక్ కుటుంబానికి శుక్రవారం అఖిల భారత బంజారా ఎంప్లాయీస్ సేవా సమితి ఆధ్వర్యంలో రూ.70,100 ఆర్థిక సాయం అందించారు. అబ్బెంద కింది తండాకు చెందిన దూప్లానాయక్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఇటీవల స్కూటీపై వెళ్తూ రోడ్డుపై పడి మృతి చెందారు. మేగ్యానాయక్, హరిసింగ్, రాజ్‌కుమార్, గణపతి, శివ్‌రావు, రతన్‌సింగ్, నాగల్‌గిద్ద తహసీల్దార్ కిషన్, ఏఎస్ఐ లక్ష్మణ్, ట్రాన్స్‌కో ఏఈ నారాయణ పాల్గొన్నారు.

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): నందికంది గ్రామానికి చెందిన కడినేల కిష్టమ్మ ఇటీవల మృతి చెందింది. వారి కుటుంబ సభ్యులను శుక్రవారం డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొరిరెడ్డి శ్రీధర్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ **నేడు వెంకటేశ్వర ఆలయంలో పూజలు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): వెంకటాపూర్ శివారులోని వెంకట చల దివ్య క్షేత్రంలో వెంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మెన్ చిల్వేరి వెంకటేశం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

◆ **మైనంపల్లిని కలిసిన జిల్లా నాయకులు**

సంగారెడ్డి టౌన్ : ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావును శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, కొండాపూర్ ఎంపీపీ మనోజ్ రెడ్డి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారానికి చెందిన పుట్టి సత్తయ్య, కొర్లకుంటకు చెందిన రాజులు మరణించడంతో వారి కుటుంబీకులకు రూ.5వేల చొప్పున ఎంపీపీ రవీందర్‌గౌడ్ శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. ఆయనకు మృతుల కుటుంబ సభ్యులు ఎంపీపీకి దన్యవాదాలు తెలిపారు.

◆ **సాయిబాన్‌పేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా శంకర్**

జోగిపేట(అందోల్): సాయిబాన్‌పేట గ్రామ ముదిరాజ్ సంఘం ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా గడ్డం శంకర్‌ను మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షుడిగా పుట్టి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా జి.బాలరాజు, కోశాధికారిగా సరాపల్లి మల్లేశం, సలహాదారులుగా అంజయ్య, సరాపల్లి రాములు ఎన్నికయ్యారు.

◆ **'కంటి వెలుగు విజయవంతం చేయాలి'**

హత్నూర, (సంగారెడ్డి): కంటి వెలుగును విజయవంతం చేయాలని పలు గ్రామాల సర్పంచులు తెలిపారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి కంటి వెలుగుపై అవగాహన కల్పించారు.

◆ **డీడీఎస్‌లో భోగి మంటలు**



జహీరాబాద్: పస్తాపూర్ గ్రామంలో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ(డీడీఎస్) ఆవరణలో శుక్రవారం భోగిమంటలు వేశారు. పండుగ ప్రాధాన్యత గురించి డీడీఎస్ డైరెక్టర్ పివి సతీష్ వివరించారు.